క్లుప్తంగా

### 'బురద జల్లే వైఖరి సరికాదు'

**హన్మకొండ:** వైద్య ఆరోగ్య శాఖ సంచాలకుడు రవీందర్ నాయక్‌పై కొంత మంది కావాలని దుష్ప్రచారం చేస్తున్నారని, బురద జల్లే వైఖరిని మార్చుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ చంద్‌నాయక్, మాస్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు ప్రసాద్, సీటీయూ వైద్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదానాయక్ సూచించారు. విధుల్లో చేరి రెండు నెలలు కాకముందే రవీందర్‌నాయక్‌పై అప్పుడే విషం కక్కుతున్నారని వారు ఒక ప్రకటనలో మండిపడ్డారు. గడల శ్రీనివాస్ రావు డైరెక్టర్‌గా ఉన్న సమయంలో వక్రమార్గంలో సంపదకు అలవాటు పడిన కొందరు అవినీతి అధికారులు వారి ఆటలు ప్రస్తుతం సాగే పరిస్థితి లేకపోవడంతో నిజాయితీ కలిగిన గిరిజనుడైన రవీందర్ నాయక్‌ను ఆ పోస్టు నుంచి తప్పించేందుకు కుట్రలు పన్ని ఫేక్ ఆడియో సృష్టించి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్నవారు వైఖరి మార్చుకోవాలని వారు హెచ్చరించారు.

### ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

**కాజీపేట:** కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూలగణపతి దివ్యక్షేత్రంలో ఆదివారం మాఘ మాసోత్సవ వేడుకలను పురస్కరించుకుని చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ ఉత్సవాలను ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు సాయికృష్ణ శర్మ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నిత్యం ఆలయాల సందర్శన, భక్తి భావం అనే అంశాలపై ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయినవోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. కూచిపూడి, భరత నాట్యం ప్రదర్శనల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో రాధాకృష్ణ శర్మ, మణిదీప్, రవి, గంగుల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన బ్రహ్మోత్సవాలు

**వరంగల్ చౌరస్తా :** వరంగల్ రామన్నపేట బట్టల బజారులోని బాలానగర వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ముగిసాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సుప్రభాత సేవ, నిత్యారాధన, సేవా కాలం, బాలబోగం నివేదన, మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. చక్రతీర్థం, పుష్పయాగం ఉత్సవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల య ఈఓ ఏల పాటి రత్నాకర్‌రెడ్డి, చైర్మన్ శ్రీనివాసా చారి, సేవా సమితి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

### అట్టహాసంగా కెరీర్ పాయింట్ ఇగ్నైట్-24

**కాజీపేట అర్బన్ :** కెరీర్ పాయింట్ ఆధ్వర్యంలో ఆదివారం హంటర్‌రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో అట్టహాసంగా ఇగ్నైట్-24ను నిర్వహించారు. ఇంటర్, సీబీఎస్ఈ పదో తరగతి విద్యార్థులు ఉత్సాహంగా ఇగ్నైట్-24లో పాల్గొని ఆటపాటలతో అలరించారు. ఒత్తిడి లేకుండా పరీక్షలను రాసి విజయాలను సాధించాలని న్యూరోఫిజిషియన్ రాజీవ్‌రంజన్ అన్నారు. కార్యక్రమంలో కెరీర్ పాయింట్ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ జూలపల్లి కరుణాకర్‌రావు, నిట్ సీఎస్ఈ హెచ్‌వోడీ బాలప్రకాష్ పాల్గొన్నారు.

### కరసేవకుడికి సన్మానం

**ఖిలా వరంగల్:** అయోధ్యలోని శ్రీరామమందిర నిర్మాణం కోసం 1992 నుంచి కరసేవకుడిగా విశేషమైన సేవలందిస్తున్న రంగశాయిపేటకు చెందిన కొల్లూరి యోగానంద్ ఆదివారం అయోధ్యకు బయల్దేరాడు. ఈ క్రమంలో వరంగల్ రైల్వేస్టేషన్ ప్రాంగణంలో యోగానంద్‌ను పలు పార్టీల నేతలు, సామాజిక సేవకులు గుండు పూర్ణచందర్, మండల పరశురాములు, మనోహర్, అశోక్ మార్యద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కపిల్‌కుమార్, మనోహర్, చిన్నారావు, దీనదయాళ్ పాల్గొన్నారు.

### కాజీపేటలో కార్మిక భవన్‌కు కృషి

**కాజీపేట రూరల్ :** కాజీపేటలో రూ.10 లక్షలతో అన్ని వర్గాల కార్మిక యూనియన్లకు కార్మిక భవన్ నిర్మాణానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బాపూజీనగర్ బ్రిడ్జి వద్ద ఆదివారం జరిగిన కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపి సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. అనంతరం ట్రేడ్ యూనియన్లు, కులసంఘాలు ఎమ్మెల్యేను సన్మానించాయి. ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షుడు పోగుల జాక్సన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్‌యాదవ్, రావుల సదానందం, ఎండీ.అంకూస్, ఎస్.కె.అజ్గర్, విజయభాస్కర్, సర్వర్, సుధాకర్, కె.సంగమయ్య, బిక్షపతి, ఎల్లేష్, శ్రీనివాస్, స్వామి పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- అగ్రంపహాడ్ జాతర కమిటీ ప్రమాణస్వీకారం



నూతన కమిటీతో ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

**ఆత్మకూరు:** మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో భక్తులకు అసౌకర్యం కలిగితే సహించేది లేదని శాఖాపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని హెచ్చరించారు. అధికారులు జాతర ప్రాంగణంలోనే ఉండి ఏర్పాట్లు చేయాలన్నారు. జాతర ఏర్పాట్లను ఆయన ఆదివారం పరిశీలించి, బోర్లను ప్రారంభించారు. టాయిలెట్లను పరిశీలించారు. జాతర కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు. గతంలో ఆదేశించిన విధంగా పనులన్నీ పూర్తి చేయాలన్నారు. మెడికల్ అధికారులు భక్తుల కోసం అన్ని రకాల మందులతో క్యాంపులు సిద్ధం చేయాలని చెప్పారు. క్యూలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు ప్రత్యేకంగా వెళ్లి దర్శనాలు చేసుకుని సాధారణ భక్తులకు ఇబ్బంది కలిగించొద్దన్నారు. వివిధశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జాతరలో అక్రమంగా మద్యం, గంజాయి, గుడుంబా అమ్మకుండా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. జాతరలో అక్రమంగా మద్యం అమ్మితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదన్నారు. మహిళా భక్తుల రక్షణకు మహిళా పోలీసులను నియమించాలన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.

**జాతర కమిటీ ప్రమాణ స్వీకారం...**

అగ్రంపహాడ్ జాతర కమిటీ చైర్మన్‌గా శీలం రమేష్, సభ్యులుగా మాదాసి రాజు, పింగిలి రాజిరెడ్డి, దుడ్డు కళింగరాజు, సిలువేరు వినోద, నేరెళ్ల రాజు, భూపతి రమేష్, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా పూజారి జి.రవీందర్ ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలతరజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు, ఈఓ శేషగిరి, ఏఈలు సతీష్, లత, రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్, నాయకులు బోరిగం స్వామి, ముద్దం సాంబయ్య, కృష్ణ, రాంబాబు, పరికిరాల వాసు ,అసెంబ్లీ యూత్ వైస్‌ప్రెసిడెంట్ మాదాసి శ్రీధర్, మాజీ సర్పంచ్‌లు రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.



తల్లులను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

# ధైర్యసాహసాలకు మారుపేరు ఛత్రపతి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



మాట్లాడుతున్న కడియం శ్రీహరి

**ధర్మసాగర్:** ఛత్రపతి శివాజీ మహరాజ్ యుద్ధ నైపుణ్యం, పరిపాలన దేశానికి ఆదర్శమని, ధైర్య సాహసాలకు మారు పేరు ఛత్రపతి అని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని దేవునూర్‌లో ఆదివారం ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడారు. పరిపాలన యుద్ధ నైపుణ్యంలో శివాజీ ఆదర్శమని కొనియాడారు. శివాజీ ఎన్నో యుద్ధాలు చేసినా హింసను ప్రోత్సహించలేదన్నారు. పవిత్ర స్థలాలు ధ్వంసం చేయలేదని పౌరులంతా ఛత్రపతి శివాజీ వీరత్వాన్ని అందిపుచ్చుకొని నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో నాగుర్ల వెంకటేశ్వర్లు, చెట్టుపల్లి శివాజీ, హింగే శివాజీ, రాజుగారి రఘు, ఎంపీటీసీ లక్క సునిత, చిర్ర కవిత, తుమ్మనపెల్లి శ్రీనివాస్, తుమ్మనపెల్లి వీరన్న, మోరె మహేందర్, రఘుసాల రామారావు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పునఃప్రతిష్ఠాపనలో భాగస్వాములు కావాలి



విరాళం ఇస్తున్న దాతలు

**దామెర:** శివాలయం పునఃప్రతిష్ఠాపనలో గ్రామస్తులు భాగస్వాములు కావాలని శివం ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పునర్నిర్మించనున్న శివాలయం కోసం పలువురు దాతలు ఆదివారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాకతీయులనాటి శివాలయం పునఃనిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మార్చి 1 నుంచి 3 వరకు ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాదారపు యాదగిరి, మాదారపు రవికుమార్, సదిరం పోచయ్య, రాయబారపు విజేందర్, పోలం వెంకటనర్సింహారెడ్డి, ట్రస్ట్ సభ్యులు గంగిడి శ్రీధర్ రెడ్డి, పోల్సాని అనిల్ రెడ్డి, చందుపట్ల సత్యవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గురిజాల శ్రీరాంరెడ్డి, దామెరుప్పుల శంకర్, మేరుగు కుమార్, పోతుల కొమ్మాలు, వర్కేటి సత్యనారాయణ, మిరియాల రవి, కొమురయ్య తదితరులు ఉన్నారు.

# కమలాపూర్‌లో క్రైస్తవుల శాంతి ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న పాస్టర్లు, క్రైస్తవులు

**కమలాపూర్:** రంగారెడ్డి జిల్లా శంకరంపేట మండలం జన్వాడలో క్రైస్తవులు, క్రైస్తవ మందిరంపై దాడికి పాల్పడ్డ దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని పాస్టర్లు, క్రైస్తవులు డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం కమలాపూర్‌లో విద్యుత్ సబ్ స్టేషన్ జంక్షన్ నుంచి బస్టాండ్ జంక్షన్ వరకు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు, క్రైస్తవులు మాట్లాడారు. దేశంలో క్రైస్తవులు, క్రైస్తవ మందిరాలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న లౌకిక భారతదేశంలో కొందరు మతోన్మాదులు క్రైస్తవులు, క్రైస్తవ మందిరాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము క్రైస్తవులమైనప్పటికీ భారతీయులమేనని, తమపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, ఆ దిశగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు అల్లె ఆనంద్, ఫ్రాన్సిస్, నరేష్, యేసుదాసు, మోషె, పౌలు, పరంజ్యోతి, జాషువా, మార్కు, ప్రసాద్, క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

### ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలి

- డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి



బూత్‌లో పర్యటిస్తున్న విజయ్‌చందర్‌రెడ్డి

**ఆత్మకూరు:** రానున్న ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలో ఆదివారం గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం పదండి) కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన 100వ బూత్‌లో పర్యటించి మాట్లాడారు. మోదీ కృషితోనే జిల్లాలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుకు మార్గం సుగమం అయిందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, గావ్‌చలో కార్యక్రమ మండల కోఆర్డినేటర్ బయ్యపైడి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ బయ్య రమరాజు, బూత్ అధ్యక్షుడు పాయిరాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ సాధించుకోవాలి



మాట్లాడుతున్న బిర్రు మహేందర్

**ఐనవోలు :** ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చివరి దశకు చేరుకుందని ఈ ఉద్యమంలో అందరు పాల్గొని వర్గీకరణ సాధించుకోవాలని ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకుడు బిర్రు మహేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెస్పీ ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షుడు సింగారపు మాణిక్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బొక్కల నారాయణతో కలిసి మహేందర్ మాట్లాడారు. ఈ నెల 21న హనుమకొండ జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని కోరారు. మాదిగ ఉప కులాలకు, ఎస్సీ వర్గీకరణను సమర్థించే అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు చింత అశోక్, రాజారపు భిక్షపతి, బరిగెల వెంకటస్వామి, దుర్గాప్రసాద్, సూర్యం, స్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా చదరంగం పోటీలు



**వరంగల్ స్పోర్ట్స్:** వరంగల్ చదరంగ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ర్యాంకింగ్ చెస్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన ముగింపు వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలో గెలుపోటములు సహజమని, ఓడిన ప్రతీసారి పట్టుదలతో విజయం వైపు సాగాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారని టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శి కన్నా తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా ర్యాంకింగ్ టోర్నమెంట్లు నిర్వహిస్తానని అన్నారు.

# హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న రాగసుధ, నాయకులు

**నర్సంపేట :** పట్టణంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధ, ప్రజా సంఘాల నాయకుడు కొత్తకొండ రాజమౌళి, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మార్త నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ హాస్టల్‌ను వారి ఆధ్వర్యంలోని బృందం ఆదివారం సందర్శించి సమస్యలను అధ్యయనం చేసింది. అనంతరం రాగసుధ, రాజమౌళి, నాగరాజు మాట్లాడారు. హాస్టల్‌లో నీటి సౌకర్యం లేక విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి సైతం ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బాత్‌రూములూ సరిగా లేవని తెలిపారు. భవనం శిథిలావస్థకు చేరుకుందన్నారు. హాస్టల్‌లో సరైన కనీస వసతులు కల్పించకుండా ప్రభుత్వం వివక్ష పాటిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్‌ను నూతన భవనంలోకి మార్చడంతోపాటు విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని, హాస్టళ్లకు దోబీలను నియమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తప్పవన్నారు.

### విద్యతోనే సమాజాభివృద్ధి

**హన్మకొండ చౌరస్తా:** విద్యతోనే సామాజిక, ఆర్థిక, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని టీపీసీసీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ మోసెస్ పాల్ ఆనంద్ అన్నారు. హనుమకొండ లష్కర్ బజార్‌లోని విలియమకేరీ బాప్టిస్టు హైస్కూల్ ఆవరణలో నూతన భవన నిర్మాణానికి ఆదివారం ఆయన భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు అత్యున్నత విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అనంతరం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బాప్టిస్టు మిషన్ ఆస్పత్రి హనుమకొండ సౌజన్యంతో ఉచితవైద్య, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



మేదరివాడ డ్రెయినేజీ వద్ద ఏర్పాటు చేసిన డివైడర్స్‌ను పరిశీలిస్తున్న ట్రాఫిక్ సీఐ శ్రీధర్

**ఖిలా వరంగల్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మట్టెవాడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ సూచించారు. ఆదివారం వరంగల్ అండర్‌బ్రిడ్జి నుంచి ఆర్టీఏ జంక్షన్, హంటర్ రోడ్డు, చింతల్ రోడ్డు, నర్సంపేట రోడ్డు, స్టేషన్ రోడ్డు, మేదరివాడ, చౌరస్తా నుంచి పోచమ్మమైదాన్ వరకు ప్రమాద స్థలాలను సిబ్బందితో కలిసి ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఫోర్ట్ రోడ్డుపై ప్రమాదకరమైన మ్యాన్‌హోల్‌ను సిమెంట్ వేసి మూసివేత కార్యక్రమాన్ని చేపట్టారు. మేదరివాడ ప్రమాదకరమైన మూలమలుపు డ్రెయినేజీ వద్ద అడ్డంగా సిమెంట్ డివైడర్స్ ఏర్పాటు చేసి ప్రమాదనివారణకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారులు ట్రాఫిక్‌రూల్స్ పాటిస్తూ వాహనాన్ని నడిపాలని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, మద్యం తాగి వాహనాలను డ్రైవ్ చేయొద్దని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజయ్య మృతి దివ్యాంగులకు తీరని లోటు



రాజయ్య మృతికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దివ్యాంగ సంఘాల బాధ్యులు

**విద్యారణ్యపురి:** దివ్యాంగుల హక్కులకోసం నిరంతరం పోరాటం చేసిన నల్లెల రాజయ్య మృతి దివ్యాంగుల సమాజానికి తీరని లోటు అని దివ్యాంగ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బిల్ల మహేందర్ అన్నారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో కవి, రచయిత నల్లెల రాజయ్య మృతికి హనుమకొండలోని అదాలత్ సమీపంలోని కాళోజీ సెంటర్‌లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దివ్యాంగుల సంఘాల ఆధ్వర్యంలో సంతాపసభను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర బాధ్యులు నున్న నరసమ్మ, డాక్టర్ లక్కిరెడ్డి సత్యం, నవతెలంగాణ దివ్యాంగుల సంక్షేమం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్, బాధ్యులు అంబటి రాజేందర్, బండి చక్రపాణి, సతీష్, బత్తిని రాజు, తిరుపతి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

### తాగునీటి వృథా



**కాశిబుగ్గ :** గ్రేటర్ వరంగల్ 35వ డివిజన్ శివనగర్‌లో పైపులైన్ పగిలి తాగునీరు పెద్ద ఎత్తున వృథాగా పోతుంది. గత కొన్ని నెలలుగా శివనగర్‌లో నిర్మాణ పనులు ఆగుతూ.. సాగుతున్నాయి. ఈక్రమంలో తరచూ తాగునీటి పైపులైన్ పగిలిపోతుంది. దీంతో శివనగర్‌లో పలు కాలనీలకు నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడి, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి తాగునీటి పైపులైన్లకు ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తూ నీటిని సరాఫరా చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కనులపండువగా సీతారాముల కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న అర్చకులు



స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు

- పాల్గొన్న దేవనాథ జీయర్‌స్వామి

**ఎల్కతుర్తి:** భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్‌లోని కోదండ రామాలయ ఎనిమిదో వార్షికోత్సం సందర్భంగా ఆదివారం వేద పండితులు స్వామి వారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. సీతాదేవి, రాములోరికి ఆలయ వ్యవస్థాపకులు గుండారపు వనజ-భాస్కర్‌రావు దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. పండితులు వేద మంత్రోచ్చరణల నడుమ స్వామివారి కల్యాణం జరిపించారు. కల్యాణాన్ని తిలకించేందుకు దేవనాథ జీయర్‌స్వామితోపాటు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీతారాములను దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో కావేరి విత్తన సంస్థ ఏజీఎం పామేర సుమన్‌రావు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

**ఆత్మకూరు:** బాధితకుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని నీరుకుళ్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొత్తపల్లి శ్రీకాంత్, పానుగోటి రమణాచారి కుటుంబాలను ఆయన ఆదివారం పరామర్శించి ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితుల పిల్లలకు ఉచితంగా ఉన్నత విద్యను అందిస్తానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పానుగోటి సత్యనారాయణ, కిన్నెర చందర్, ఉడుత మహేందర్, రాజేందర్, నీలం రాజు, దురిశెట్టి రాంబాబు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామ్మోహన్, తదితరులు



మహిళలకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

- ఆశాలపల్లిలో కేన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**సంగెం :** మహిళలు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన మన అమెరికా తెలుగు సంఘం (మాట) సభ్యుడు చిన్నాల రామ్మోహన్ యాదవ్ కోరారు. ఆ గ్రామంలో మాట, బన్ను ఆరోగ్య సేవ సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఆదివారం నిర్వహించిన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. స్వగ్రామానికి సేవ చేయాలనే తపనతో గ్రామ మహిళల సంక్షేమమే ధ్యేయంగా మన అమెరికా తెలుగు సంఘం (మాట) ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. మహిళలు కేన్సర్ లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మాట అధ్యక్షుడు డాక్టర్ గనగోని శ్రీనివాస్, శ్యామల ప్రదీప్, ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ విజయ్‌భాస్కర్, వినోద్ కుమార్, రిటైర్డ్ ఏసీపీ డాక్టర్ పరంజ్యోతి, బన్ను సొసైటీ జనరల్ మేనేజర్ రాజేందర్, మాజీ సర్పంచ్ బొల్లెబోయిన కిశోర్‌యాదవ్, ఎంపీటీసీ చిదురాల రజిత రాజు, నాయకులు తోట ప్రభాకర్, సాయి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్‌పూర్‌లో 'భోగ్ బండారో'



భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్న ఆర్డీఓ రమేష్

**హన్మకొండ:** సేవాలాల్ మహరాజు 285వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ గోపాల్‌పూర్‌లో ఆదివారం భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ ఆర్డీఓ రమేష్ ముఖ్య అతి థిగా పాల్గొని మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఒక గొప్ప సంఘసంస్కర్త అని, బాల బ్రహ్మచారి, ఆదర్శమూర్తి అని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు ఈ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్‌కుమార్, సేవాలాల్ బంజారా సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బానోతు జవహర్‌లాల్, ధారావత్ రాంచందర్ నాయక్, తెలంగాణ తహసీల్దార్ల సంఘం రాష్ట్ర ప్ర దాన కార్యదర్శి ఫూల్ సింగ్ చౌహాన్, 52 డివిజన్ కాంగ్రెస్ నాయకులు హరిబాబు, మాజీ సర్పంచ్ విజయబాయి, ప్రొఫెసర్ వీరన్న నాయక్, రాజు నాయక్, రాజారాం నాయక్, జవహర్ నాయక్, నవీన్ నాయక్, వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.